


EVENING EDITION
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
4PM
www.suryaa.com
శనివారం
28-06-2025
పేజీలు: 02



## ఉగ్ర లింకుల కేసు ఎన్ఐఏకు బదిలీ

విజయనగరం ఉగ్ర లింకుల కేసును జాతీయ దర్యాప్తు సంస్థ ఎన్ఐఏకు బదిలీ చేస్తూ కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. బాంబు పేలుళ్లకు కుట్ర పన్నారనే ఆరోపణలతో గత నెల 16న విజయనగరానికి చెందిన సిరాజ్, హైదరాబాద్‌కు చెందిన సమీర్‌లను విజయనగరం టూ టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఇప్పుడు ఇరువురు నిందితులు విశాఖపట్నం సెంట్రల్ జైలులో రిమాండ్ ఖైదీలుగా ఉన్నారు. ఈ కేసులో లోతైన దర్యాప్తు కోసం ఎన్ఐఏకు అప్పగించేందుకు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఆదేశాలు జారీ చేసింది. కాగా.. ఉగ్రలింకుల కేసులో అరెస్ట్ అయిన సిరాజ్, సమీర్‌లను కస్టడీకి ఇవ్వాలని కోరుతూ గతంలో పోలీసులు కోర్టులో పిటిషన్ వేయగా.. అందుకు న్యాయస్థానం అంగీకరించింది. ఇద్దరినీ వారం రోజుల పాటు కస్టడీకి ఇస్తూ కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ క్రమంలో ఎన్ఐఏ, యాంటీ బాంబ్ స్క్వాడ్, మిగిలిన యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్.. విజయనగరం చేరుకుని వారం రోజుల పాటు పూర్తిస్థాయిలో దర్యాప్తు నిర్వహించారు. ఎక్కడెక్కడ బాంబులు పెట్టి పేల్చాలని చూశారు, సంఘ విద్రోహులుగా ఏ విధంగా మారాలని అనుకున్నారు, విదేశాల నుంచి ఏ రకంగా నిధులు అందాయనే దానిపై సమగ్రమైన సమాచారాన్ని ప్రాథమికంగా తెలుసుకున్నారు.




## జీడిమెట్లలో పార్కును కాపాడిన హైడ్రా

ఫిర్యాదు చేసిన 3 గంటల్లోనే హైడ్రా పరిష్కారం చూపింది. కుత్బుల్లాపూర్ మున్సిపాలిటీలోని జీడిమెట్ల గ్రామం సర్వే నెంబర్ 218, 214లో ఉన్న రుక్మిణి ఎస్టేట్స్ కు చెందిన పార్కును కాపాడింది. 1200 గజాల పార్కు ఉంటే తప్పుడు పత్రాలతో సగానికి పైగా కబ్జా చేసారు. ఈ కబ్జాలు తొలగించాలని కుత్బుల్లాపూర్ మున్సిపల్ సర్కిల్ కార్యాలయం ముందు రుక్మిణి ఎస్టేట్స్ రెసిడెన్షియల్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆందోళన చేసారు. అటునుంచి నేరుగా హైడ్రా కార్యాలయానికి వచ్చి హైడ్రా కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్ గారిని కలసి యిదే విషయాన్ని ఫిర్యాదు చేసారు. వెంటనే జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ గారికి ఫోన్ చేసి ఆక్రమణలు తొలగించాలని హైడ్రా కమిషనర్ సూచించారు. మధ్యాహ్నం ఫిర్యాదు అందగా సాయంత్రానికే మున్సిపల్ సిబ్బందితో కలసి హైడ్రా రంగంలోకి దిగి ఆక్రమణలను తొలగించింది. ఆ వెంటనే పార్కు ప్రహరీ నిర్మించింది. 3 గంటల్లోనే సమస్య పరిష్కారం అవ్వడంతో వారి ఆనందానికి అవధులు లేవు.. శనివారం ఉదయం వేకువ జామునే పార్కులోకి వచ్చిన నివాసితులు ఊపిరి పీల్చుకున్నారు. పార్కు ప్రొటెక్టెడ్ బై హైడ్రా బోర్డును చూసి మురిసిపోయారు. ఆనందంతో సంబరాలు చేసుకున్నారు. హైడ్రా చర్యలను అభినందించారు. హైడ్రాను ఏర్పాటు చేసిన ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి ధన్యవాదాలు తెలిపారు. హైడ్రా కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్ గారికి, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.



## తాండూరులో 12 కిలోల గంజాయి పట్టివేత

వికారాబాద్ జిల్లాలోని తాండూరు పట్టణంలో గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గంజాయి రవాణా చేయడానికి యత్నించిన వ్యక్తిని పోలీసులు పట్టుకున్నారు. శుక్రవారం SI సంతోష్ కుమార్ నేతృత్వంలో నిర్వహించిన నిఘాలో, రైల్వే స్టేషన్ సమీపంలో హ్యాండ్ బ్యాగ్‌తో అనుమానాస్పదంగా ఉన్న లాల్ మహ్మద్‌ను అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద రూ.30 వేల విలువైన 12 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు DSP బాలకృష్ణారెడ్డి తెలిపారు.

# మార్గన్ రివ్యూ

తమిళ హీరో విజయ్ ఆంటోని నటించిన లేటెస్ట్ మర్డర్ మిస్టరీ థ్రిల్లర్ చిత్రం 'మార్గన్' నేడు ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో రిలీజ్ అయింది. మరి ఈ సినిమా ప్రేక్షకులను ఎంతమేర ఆకట్టుకుందో ఈ రివ్యూలో చూద్దాం. హైదరాబాద్‌లో జరుగుతున్న వరుస హత్యల గురించి తెలుసుకున్న ఏడీజీపి ధృవ(విజయ్ ఆంటోని) ఈ హత్యల వెనకాల ఉంది ఎవరనేది కనుక్కునేందుకు వస్తాడు. ఈ క్రమంలో అతని ఇన్వెస్టిగేషన్‌లో అరవింద్(అజయ్ ధిషాన్)ను హంతకుడిగా అనుమానిస్తాడు. అతడిని ఇన్వెస్టిగేట్ చేస్తున్న క్రమంలో ధృవకు పలు కీలక విషయాలు తెలుస్తాయి. ఇంతకీ అరవింద్ చెప్పిన నిజాలు ఏమిటి..? ధృవ అరవింద్‌కు సంబంధించి ఎలాంటి విషయాలను తెలుసుకుంటాడు..? అసలు వరుస హత్యలు చేస్తున్న నిందితులు ఎవరు..? వారు ఈ హత్యలు ఎందుకు చేస్తున్నారు..? ఇంతకీ ధృవ ఫ్లాష్‌బ్యాక్ ఏమిటి..? అనేది సినిమా కథ. క్రైమ్ మిస్టరీ థ్రిల్లర్ చిత్రాలకు బలంగా ఉండే కోర్ పాయింట్ ఈ సినిమాలో చాలా సరికొత్తగా ప్రెజెంట్ చేశారు. దానికి తోడు ఈ సినిమాలో అజయ్ ధిషాన్ పాత్రను డిజైన్ చేసిన తీరు ప్రేక్షకులకు బాగా నచ్చుతుంది. అతడి పాత్రలోని వేరియేషన్స్ ఈ సినిమాకు ప్రధాన బలంగా నిలిచాయి. ఇక విజయ్ ఆంటోని ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్‌గా చాలా సెటిల్డ్ పర్ఫార్మెన్స్‌తో ఆకట్టుకున్నాడు. ఈ సినిమాలో అతడి లుక్ ప్రేక్షకులను ఆకట్టుకునే విధంగా ఉంటుంది. అసలు ఇలాంటి లుక్‌లో అతడు ఎందుకు ఉన్నాడా.. అనేది ఫస్టాఫ్ మొత్తం రివీల్ చేయకుండా సస్పెన్స్‌ను క్యారీ చేసిన విధానం బాగుంది. అటు ఎమోషనల్ పరంగా ఈ సినిమాలో తండ్రి-కూతురు, అన్నా-చెల్లి మధ్య వచ్చే సీన్స్ ప్రేక్షకులను ఆకట్టుకుంటాయి. ఇంటర్వెల్ ట్విస్ట్ ఈ మూవీ సెకండాఫ్‌పై ఆసక్తిని క్రియేట్ చేస్తుంది. సెకండాఫ్‌లో వచ్చే స్క్రీన్ ప్లే గ్రిప్పింగ్‌గా ఉండటం చాలా ఉపయోగపడింది. ఇక ఈ సినిమా క్లైమాక్స్‌లో రివీల్ అయ్యే ట్విస్టులు ఆకట్టుకుంటాయి. విజయ్ ఆంటోని ఈ సినిమాలో సెటిల్డ్‌గా పర్ఫార్మ్ చేసినా కూడా ఆయన పాత్రను ఇంకా బలంగా డిజైన్ చేసి ఉండాల్సింది అని అనిపిస్తుంది. ముఖ్యంగా ఫ్లాష్‌బ్యాక్ ఎపిసోడ్స్‌లో ఆయన పాత్ర వేస్ట్ అయ్యింది. ఎమోషనల్ సీన్స్ వరకు ఆయన పాత్ర ఓకే అనిపిస్తుంది. ఇక ఈ సినిమాలో సముద్రఖని పాత్ర కూడా పూర్తిగా వేస్ట్ అయింది. అజయ్ ధిషన్ పాత్రకు ఉన్న ప్రాధాన్యతను కూడా సరిగా వాడుకోలేదని సెకండాఫ్ చూస్తే అనిపిస్తుంది. ఫస్టాఫ్‌లో వచ్చే లవ్ ట్రాక్ చాలా బోరింగ్ అనిపిస్తుంది. సెకండాఫ్‌లోనూ కొన్ని ల్యాగ్ సీన్స్ ప్రేక్షకులను విసిగిస్తాయి. ఇక క్లైమాక్స్ ట్విస్ట్ రివీల్ అయ్యే తీరు బాగున్నా, ముగింపు మాత్రం చప్పగా సాగుతుంది. విలన్‌కు సంబంధించిన మోటో ఇంకా బెటర్‌గా రాసుకోవాల్సింది. సీరియస్ నోట్‌లో సాగే ఈ సినిమాలో కాస్త ఎంటర్‌టైన్‌మెంట్ యాడ్ చేసి ఉంటే బాగుండేది. దర్శకుడు లియో జాన్ పాల్ రాసుకున్న కథ కొత్తగా ఉన్నప్పటికీ, దానిని ట్రీట్ చేసిన విధానం చాలా రొటీన్‌గా అనిపిస్తుంది. ముఖ్యంగా అజయ్ ధిషన్ పాత్రకు ఉన్న ప్రత్యేకతను ఆయన డీల్ చేసిన తీరు ఆకట్టుకున్నా, దాన్ని చివరికి ఒక సాధారణ ముగింపు ఇచ్చిన తీరు ఆకట్టుకోదు. ఎడిటింగ్ కూడా ఆయనే చేయడంతో ఫస్ట్ హాఫ్‌లో కొన్ని సీన్స్ ట్రిమ్ చేసి ఉంటే బాగుండేది అనిపిస్తుంది. ఇక విజయ్ ఆంటోని సంగీతం ఆకట్టుకుంటుంది. సినిమాటోగ్రఫీ వర్క్ బాగుంది. వీఎఫ్ఎక్స్ వర్క్‌కు మంచి మార్కులు పడ్డాయి. నిర్మాణ విలువలు పర్వాలేదు. మొత్తానికి 'మార్గన్' చిత్రం ఒక ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్‌గా ప్రేక్షకులను పెద్దగా ఆకట్టుకోలేకపోయింది. కథలో సరికొత్త పాయింట్ ఉన్నా అది పెద్దగా వర్కవుట్ కాలేదు. ఇక బోరింగ్‌గా సాగే ఫస్టాఫ్, కొంతవరకు ఓకే అనిపించే సెకండాఫ్‌తో ఇదొక రొటీన్ టెంప్లేట్‌గా మిగిలింది. క్రైమ్ థ్రిల్లర్స్ ఇష్టపడేవారికి ఈ సినిమా పెద్దగా కనెక్ట్ కాకపోవచ్చు.






ఘోర రోడ్డు ప్రమాదం.. ఇద్దరి పరిస్థితి విషమం,

## పలువురికి గాయాలు

గుంటూరు జిల్లాలోని పెద్దకాకాని సర్వీస్ రోడ్లో బస్సు ప్రమాదం జరిగింది. సర్వీస్ రోడ్డు పక్కన ఉన్న సైడ్ కాల్వలోకి ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు దూసుకెళ్ళింది. ఈ ఘటనలో పలువురు యాత్రికులకు సల్ప గాయాలయ్యాయి. ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. డ్రైవర్ నిద్రమత్తే ప్రమాదానికి కారణం అని ప్రయాణికులు అంటున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని క్షతగాత్రులను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



## హాట్ బ్యూటీ సోనాల్ చౌహాన్

ఇండస్ట్రీలో చాలా మంది హీరోయిన్స్ ఓవర్ నైట్ లో స్టార్స్ గా ఎదిగారు. కొంతమంది హీరోయిన్స్ వరుసగా సినిమాలు చేసినా కూడా సక్సెస్ అందుకోలేకపోతున్నారు. అయితే ఇప్పుడు మనం మాట్లాడుకునే హీరోయిన్ కూడా అంతే.. పై ఫొటోలో ఉన్న ముద్దుగుమ్మను గుర్తుపట్టారా.? ఈ చిన్నది బాలీవుడ్ సినిమాతో అరంగేట్రం చేసింది. ఆతర్వాత తెలుగులో మంచి క్రేజ్ తెచ్చుకుంది. తక్కువ సమయంలోనే స్టార్ హీరోల సరసన నటించి మెప్పించింది. కానీ అందం అభినయం ఉన్న ఈ అమ్మడికి అదృష్టం మాత్రం కలిసి రాలేదు. ఒక్క సినిమాలోనే 30 లిప్‌లాక్ సీన్స్ తో ఒక్కసారిగా టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా మారిపోయింది. ఇంతకూ ఆ చిన్నది ఎవరో గుర్తుపట్టారా..2013లో, '3G- ఎ కిల్లర్ కనెక్షన్' అనే చిత్రంలో నటించింది సోనాల్ చౌహాన్. ఇందులో నీల్ నితిన్ ముఖేష్ హీరోగా నటించాడు. ఇది బాక్సాఫీస్ దగ్గర ఫ్లాప్ అయింది. కానీ రికార్డు బ్రేకింగ్‌గా ఈ చిత్రంలో 30 కిస్ సీన్స్ ఉన్నాయి. గతంలో ఇమ్రాన్ హష్మీ, మల్లికా షెరావత్ చిత్రం మర్డర్ సినిమాలో అత్యధికంగా 20 కిస్ సీన్స్ ఉండగా.. ఆ రికార్డును3G సినిమా(30 కిస్ సీన్స్) బ్రేక్ చేసింది. సోనాల్ చౌహాన్ హిందీతో పాటు తమిళం, తెలుగు, కన్నడ భాషల్లో కూడా సినిమాలు చేసింది. ఆమె మొదటి తెలుగు చిత్రం రెయిన్‌బో(2008). ఆ తర్వాత నాగార్జున, ప్రభాస్, రవితేజ, బాలకృష్ణ లాంటి స్టార్ హీరోల సరసన నటించింది. ఇక సోనాల్ ఇన్‌స్టాగ్రామ్‌లో ఎలప్పుడూ యాక్టివ్‌గా ఉంటుంది. ఎప్పుడూ లేటెస్ట్ ఫోటోలతో ఫ్యాన్స్‌ను అలరిస్తుంది.

## బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి కోసం తీవ్ర పోటీ



తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నికకు ఎట్టకేలకు ముహూర్తం ఖరారైంది. పార్టీ శ్రేణులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ ప్రక్రియ జూలై 1న జరగనుంది. జూన్ 29న అధికారిక నోటిఫికేషన్ విడుదల కాగా.. జూన్ 30న ఆశావహుల నుంచి నామినేషన్లను స్వీకరించనున్నట్లు బీజేపీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె. లక్ష్మణ్ వెల్లడించారు. జూలై 1న ఎన్నికలు నిర్వహించి.. అదే రోజు కొత్త అధ్యక్షుడిని ప్రకటించనున్నారు. ప్రస్తుత అధ్యక్షుడు కిషన్ రెడ్డి బాధ్యతలు నిర్వర్తిస్తుండగా.. అంతకుముందు బండి సంజయ్ సారథ్యం వహించారు.

### రేసులో కీలక నేతలు


తెలంగాణ బీజేపీ అధ్యక్ష పదవి కోసం పార్టీలో తీవ్ర పోటీ నెలకొంది. పలువురు సీనియర్ నాయకులు ఢిల్లీ స్థాయిలో ఎప్పటి నుంచో లాబీయింగ్ కొనసాగిస్తున్నారు. ఈ జాబితాలో ఎంపీలు ఈటల రాజేందర్, డీకే అరుణ, రఘునందన్‌రావు, ధర్మపురి అర్వింద్ వంటి కీలక వ్యక్తులు ఉన్నట్లు పార్టీ వర్గాలు చర్చించుకుంటున్నాయి. రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం.. కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు తిరిగి అధ్యక్ష బాధ్యతలు అప్పగించినా ఆశ్చర్యపోనక్కర్లేదని చెబుతున్నారు. బయటికి తాము రేసులో లేమని చెబుతున్నప్పటికీ, లోలోపల ప్రతి ఒక్కరూ ఈ కీలక పదవి కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్లు సమాచారం.రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో అధికారంలోకి రావడమే లక్ష్యంగా బీజేపీ అధిష్ఠానం అధ్యక్షుడి ఎంపికను చాలా సీరియస్‌గా తీసుకుంది. లోక్‌సభ ఎన్నికల్లో 8 సీట్లను గెలుచుకుని సత్తా చాటిన కమలనాథులు, ఆ తర్వాత జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ విజయం సాధించి ఉత్సాహంగా ఉన్నారు. ఈ గెలుపు స్ఫూర్తితో రాబోయే స్థానిక ఎన్నికలకు సమాయత్తమవుతున్నారు. ఇప్పటికే బూత్ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి కమిటీల నియామకాలు పూర్తి చేశారు.రాష్ట్ర బీజేపీ నాయకత్వం వరుసగా వర్క్‌షాప్‌లు నిర్వహిస్తూ, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తోంది. రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేలా బీజేపీ అధిష్ఠానం ఒక పక్కా యాక్షన్ ప్లాన్‌ను రూపొందించి, ఆ దిశగా అడుగులు వేస్తోంది. కొత్త సారథి నాయకత్వంలోనే తాము స్థానిక ఎన్నికలకు వెళ్తామని, రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లోనూ విజయబావుటా ఎగరేస్తామని డాక్టర్ కె. లక్ష్మణ్ ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో పార్టీని అధికారంలోకి తీసుకొచ్చే సామర్థ్యం, దూరదృష్టి ఉన్న నేతకే పార్టీ పగ్గాలు అప్పగిస్తామని ఆయన స్పష్టం చేశారు.

## తెలంగాణకు ఐదు కొత్త పీజీ మెడికల్ కాలేజీలు

రాష్ట్రంలో ఐదు కొత్త పీజీ మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తున్నది. ఈ ఏడాది నుంచి జాతీయ వైద్య మండలి (ఎన్ఎంసీ) యూజీ లేకుండా నేరుగా పీజీ మెడికల్ కాలేజీలో ఏర్పాటుకు పచ్చ జెండా ఊపింది. ఈ క్రమంలో రాష్ట్రంలో కింగ్ కోఠి, మిర్యాలగూడ, భద్రాచలం, బాన్సువాడ, పెద్దపల్లిలో ప్రభుత్వ పీజీ మెడికల్ కాలేజీలో ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ప్రాంతాల్లో 200 పడకలతో ఉన్న దవఖానాలను పీజీ కోర్సుల కోసం బోధనసుపత్రులుగా మార్చనున్నారు. ఎంబిబిఎస్ తర్వాత పిజి చదివితేనే ప్రభుత్వ, ప్రైవేటు దవాఖానాల్లో డిమాండ్ ఉండడంతో యూజీ తర్వాత పీజీ చేసేందుకు వైద్య విద్యార్థులు మొగ్గు చూపుతున్నారు. మరోవైపు రాష్ట్రంలో 1:4 నిష్పత్తిలో పీజీ వైద్య విద్య సీట్ల కొరత నెలకొంది. ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో పీజీ సీట్ల సంఖ్యను పెంచాలని వైద్య విద్యార్థులు గత కొన్ని రోజులుగా ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఈ నేపథ్యంలో ఆరోగ్య శాఖ మంత్రి ఇటీవల రాష్ట్రంలో పర్యటించిన ఎన్ఎంసీ చైర్మన్ దృష్టికి ఈ సమస్యను తీసుకువెళ్లారు. పీజీ సీట్ల పెంపుతో మారు మూల ప్రాంతాల్లో సైతం మెరుగైన వైద్య సేవలు అందనున్నాయి.



సూర్య EVENING EDITION 4PM
www.suryaa.com



## ఆలయానికి ఏనుగును గిఫ్ట్‌గా ఇచ్చిన నటి త్రిష


తమిళ నటి త్రిష కృష్ణన్ తమిళనాడులోని అరప్పుకోట్టైలో ఉన్న శ్రీ అష్టలింగ ఆదిశేష సెల్వ వినయగర్ మరియు శ్రీ అష్టభుజ ఆదిశేష వరాహి అమ్మన్ ఆలయాలకు 'గజ' అనే పేరు గల యాంత్రిక ఏనుగును (మెకానికల్ ఎలిఫెంట్) బహూకరించారు. పీపుల్ ఫర్ క్యాటిల్ ఇన్ ఇండియా (PFCI) అనే స్వచ్ఛంద సంస్థతో కలిసి ఆమె ఈ విరాళం అందించారు. ఆలయ సంప్రదాయాలను గౌరవిస్తూనే, నిజమైన ఏనుగులకు ఎలాంటి హాని కలగకుండా చూడాలనే ఉద్దేశ్యంతో ఈ యాంత్రిక ఏనుగును బహూకరించింది త్రిష. ఈ యాంత్రిక ఏనుగు సుమారు 3 మీటర్ల పొడవు, 800 కిలోల బరువుతో నిజమైన ఏనుగులాగే ఉంటుంది. ఇది చక్రాలపై నడుస్తుంది, భక్తులపై నీరు చల్లుతుంది, తల, చెవులు కదపగలదు. రూ.6 లక్షలతో తయారైన ఈ ఏనుగును ఆలయ వేడుకల సమయంలో ఉపయోగించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కాగా ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్‌గా మారింది.




## మరోసారి తల్లైన ఇలియానా.. బిడ్డకు ఏం పేరు పెట్టారంటే..

నటి ఇలియానా ఆమె ఫ్యాన్స్‌కి శుభవార్త అందించారు. ఆమె మరోసారి తల్లి అయినట్లు ఆమె వెల్లడించారు. ఈ నెల 19వ తేదీన ఆమె పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చారు. తన కుమారుడి ఫోటోని సోషల్‌మీడియాలో పోస్ట్ చేసిన ఇలియానా.. ఆ బుజ్జాయికి 'కియాను రఫే డోలాన్' అని పేరు పెట్టామని.. అతన్ని పరిచయం చేస్తున్నందుకు తమ హృదయాలు ఆనందంతో నిండిపోయాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఇలియానాకు శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. పలువురు సెలబ్రిటీలు, అభిమానులు ఆమెకు అభినందనలు తెలుపుతున్నారు. ఒకప్పుడు తెలుగు సినీ ఇండస్ట్రీలో స్టార్ హీరోయిన్‌గా వెలుగు వెలిగారు ఇలియానా. ప్రస్తుతం ఆమె సినిమాలకు దూరంగా ఉంటున్నారు. 2018లో చివరిసారిగా తెలుగులో రవితేజతో కలిసి 'అమర్ అక్బర్ ఆంటోనీ' అనే చిత్రంలో నటించారు. ఇక పోతే బాలీవుడ్‌లో 2024లో 'దో ఔర్ దో ప్యార్' అనే సినిమాలో ఆమె నటించారు. 'రైడ్-2' సినిమాలో ఆమెకు అవకాశం వచ్చినప్పటికీ.. కొన్ని కారణాల వల్ల ఆమె ఆ సినిమాను వదిలేసుకున్నారు. 2023లో మైఖేల్ డోలన్‌ను ఇలియానా ప్రైవేటుగా వివాహం చేసుకున్నారు.

# కోచ్ పదవికి గండం



ఇంగ్లాండ్‌తో జరుగుతున్న తొలి టెస్టులో టీమిండియాలో ఓటమి చెందిన విషయం తెలిసిందే. తొలి టెస్టులో టీమిండియా బ్యాట్స్‌మెన్లు ఐదుగురు సెంచరీలు చేశారు. రెండు ఇన్నింగ్స్‌ల్లో కలిపి 800 వరకు పరుగులు చేసినా కూడా ఓటమి చెందడపై విమర్శలు వస్తున్నాయి. జట్టులో ముగ్గురు క్రీడాకారులను మార్చడం అనేది జట్టుకు ఇబ్బందిగా మారిందని క్రికెట్ పండితులు వాపోతున్నారు. బ్యాట్స్‌మెన్లుగా సాయి సుదర్శన్, మరో బ్యాట్స్‌మన్ కరుణ్ నాయర్, ఆల్‌రౌండర్ శార్దూల్ టాకూర్ విఫలం కావడంతో పాటు జట్టుకు భారంగా మారరని విమర్శలు వస్తున్నాయి. రెండు ఇన్నింగ్స్ లలో ఎనిమిది క్యాచ్ లు వదిలేయడంతోనే ఓటమి కొని తెచ్చుకున్నామని, ఇప్పటికైన ఇంగ్లాండ్ వాతావరణంలో టీమిండియా ఆటగాళ్లకు క్యాచ్ లు పట్టేలా ప్రాక్టీస్ చేయించాలని, జస్ప్రీత్ బుమ్రాకు ఏ బౌలర్ నుంచి సహకారం లేకపోవడంతో టీమిండియా ఓటమిని చవిచూసిందని క్రికెట్ అభిమానులు కామెంట్లు చేస్తున్నారు. గంభీర్ టెస్టు మ్యాచ్ లకు కోచ్ గా పనికి రాడని, వన్డేలు, టి20లకు మాత్రమే గంభీర్ కోచ్ వ్యవహరించాలని క్రికెట్ అభిమానులు డిమాండ్ చేస్తున్నారు. రెండో టెస్టుకు అర్షదీప్ సింగ్, నితీశ్ కుమార్ రెడ్డి, కుల్ దీప్ యాదవ్ ను జట్టులోకి తీసుకోవాలని డిమాండ్లు వినిపిస్తున్నాయి. టీమిండియా హెడ్ కోచ్ గంభీర్ ఆధ్వర్యంలో చివరి తొమ్మిది టెస్టు మ్యాచ్‌లలో ఒకటి మాత్రమే గెలవడంతో ఆయన పదవికే గండం వచ్చిపడింది. ప్రస్తుతం గంభీర్‌పై తీవ్ర ఒత్తిడి ఉంది. ఇంగ్లాండ్‌తో జరుగుతున్న టెస్టు సిరీస్ కోల్పోతే మాత్రం ఆయనను కోచ్ పదవి నుంచి తీసిసే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఇప్పటికే న్యూజిలాండ్, ఆస్ట్రేలియా మీద ఆరు మ్యాచ్‌లు, ఇంగ్లాండ్ మీద ఒక మ్యాచ్ భారత్ ఓడిపోయింది. ఈ సందర్భంగా మాజీ క్రికెటర్ ఆకాశ్ చోప్రా కీలక వ్యాఖ్యలు చేశారు. ఇంగ్లాండ్‌తో జరుగుతున్న టెస్టు సిరీస్‌లో ఇండియా ఓటమి చెందింతే మాత్రం గంభీర్‌ను కోచ్ పదవి నుంచి తొలగించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని చోప్రా పేర్కొన్నారు. టీమిండియా యజమాన్యం కోరినట్లు సెలక్టర్లు ఆటగాళ్లను ఎంపిక చేశారని, గంభీర్ ఇష్టాను ప్రకారం ఆటగాళ్లను జట్టులోకి తీసుకున్నారని, ఫలితాలు రాకుంటే మాత్రం ఆయనకు ఇబ్బంది తప్పకపోవచ్చని హెచ్చరించారు.

## ద్విచక్ర వాహనంతోపాటు 2 హెల్మెట్లు తప్పనిసరి

ద్విచక్ర వాహన తయారీదారులకు కేంద్రం కీలక సూచన చేసింది. వాహనం కొనుగోలు సమయంలో రెండు హెల్మెట్ లను అందించడం తప్పనిసరి చేసింది. ఈ కొత్తనియమాన్ని అమల్లోకి తీసుకురావడానికి రోడ్డు, రవాణా మంత్రిత్వ శాఖ కేంద్ర మెటారు వాహనాల నిబంధనలు 1989కి ముఖ్య సరవరణలను ప్రతిపాదిస్తూ ముసాయిదా విడుదల చేసింది. జూన్ 23, 2025న ప్రభుత్వం విడుదల చేసిన ముసాయిదా నోటిఫికేషన్ ప్రకారం.. కొత్త నిబంధనలు అమల్లోకి వచ్చిన మూడో నెల నుంచి ద్విచక్ర వాహన తయారీదారులు, కొనుగోలు దారులకు రెండు హెల్మెట్‌లను అందించాలి. బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ సూచించిన స్పెసిఫికేషన్లకు అనుగుణంగా తయారు చేసిన హెల్మెట్లనే కొనుగోలుదారులకు అందించాల్సి ఉంటుంది. అదేవిధంగా ఇంజిన్ సామర్థ్యంతో సంబంధం లేకుండా వచ్చే ఏడాది జనవరి నుంచి తయారయ్యే



అన్ని ద్విచక్ర వాహనాలకు యాంటీ-లాక్ బ్రేకింగ్ వ్యవస్థను తప్పనిసరి చేస్తూ కేంద్ర రవాణా మంత్రిత్వ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రయాణికుడి భద్రత కోసం దీనిని ఏర్పాటు చేస్తున్నట్టు పేర్కొంది. ఆకస్మికంగా బ్రేక్ వేసినప్పుడు చక్రాలు లాక్ అవ్వకుండా నిరోధించడానికి, జారిపోయే, క్రాష్ అయ్యే ప్రమాదాన్ని తగ్గించడానికి యాంటీ-లాక్ బ్రేకింగ్ వ్యవస్థ దోహదపడుతుంది. అలాగే ద్విచక్ర వాహనం కొనుగోలు సమయంలో వాహన తయారీదారు బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ సూచించిన స్పెసిఫికేషన్లకు అనుగుణంగా రెండు రక్షణ శిరస్త్రాణాలను సరఫరా చేస్తారని కేంద్రం తన ఆదేశాల్లో పేర్కొంది.




## కార్తి 29లో నాని

తమిళ కథానాయకుడు కార్తి తన 29వ చిత్రం కోసం సిద్ధమవుతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే సర్ధార్ 2 సినిమాను కంప్లీట్ చేసిన కార్తి మరోవైపు వా వాతియర్ సినిమాకు కూడా విడుదలకు సిద్ధం చేస్తున్నాడు. అయితే ఇవే కాకుండా ఇప్పుడు మరో ప్రాజెక్ట్‌ను లైన్‌లో పెట్టాడు.తన కెరీర్‌లో 29వ సినిమాగా వస్తున్న ఈ చిత్రాన్ని దర్శకుడు తమిళ్ దర్శకత్వం వహిస్తుండగా.. డ్రీమ్ వారియర్ పిక్చర్స్ సంస్థ నిర్మిస్తోంది. సముద్ర నేపథ్యంగా సాగే పీరియాడిక్ యాక్షన్ అడ్వెంచరస్ థ్రిల్లర్‌గా ఈ సినిమా రూపొందనుంది. ఈ చిత్రంలో కార్తి మునుపెన్నడూ చూడని శక్తిమంతమైన పాత్రలో కనిపించబోతున్నాడు. అయితే ఈ చిత్రంలో తెలుగు నటుడు నాని అతిథి పాత్రలో కనిపించబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇటీవల నాని నటించిన హిట్ 3 సినిమాలో కార్తి అతిథి పాత్రలో మెరిసిన విషయం తెలిసిందే. హిట్ 4లో కార్తినే కథానాయకుడిగా నటించబోతున్నాడు. ఈ నేపథ్యంలోనే వీరిద్దరి మధ్య ఉన్న స్నేహబంధాన్ని దృష్టిలో పెట్టుకొని కార్తి 29లో నానిని భాగం చేయాలని చిత్రబృందం భావిస్తుందని సమాచారం.




## ఆద్యంతం ఆసక్తికరంగా టీజర్

ప్రముఖ రాజకీయ నాయకుడు, వ్యాపారవేత్త గాలి జనార్ధన్ రెడ్డి కుమారుడు కిరీటి రెడ్డి, రాధా కృష్ణ దర్శకత్వం వహించిన యూత్ ఎంటర్‌టైనర్ జూనియర్‌తో హీరోగా అరంగేట్రం చేస్తున్నాడు. వారాహి చలన చిత్రం బ్యానర్‌పై రజని కొర్రపాటి నిర్మిస్తున్న ఈ చిత్ర టీజర్ శుక్రవారం విడుదలైంది. ఈ టీజర్ ఆద్యంతం ఆసక్తికరంగా ఉంటూ అందరినీ అలరిస్తోంది. కాలేజీ స్టూడెంట్‌గా కనిపించే హీరో కిరీటి, హీరోయిన్ శ్రీలీల మధ్య కథతో సినిమా నడుస్తుంది. టీజర్‌లో కిరీటి అదరగొట్టాడు. హీరోయిన్ శ్రీలీల కూల్‌గా కనిపించింది. టీజర్ చివరలో బాస్ పాత్రలో జెనీలియా డిసౌజా కనిపించడం మరింత ఆసక్తికరంగా ఉంది. జూనియర్ తెలుగు, కన్నడ, తమిళం, హిందీ, మలయాళ భాషలలో జూలై 18న గ్రాండ్ గా విడుదల కానుంది.




## అనన్య పాండే హాట్ లుక్

తండ్రి వారసత్వాన్ని కొనసాగిస్తూ ఈ హీరోయిన్ కూడా సినిమా ఇండస్ట్రీలోకి అడుగు పెట్టింది. కానీ తరచూ నెపోటిజం (బంధు ప్రీతి) విమర్శలను ఎదుర్కొంది. నెట్టింట ట్రోలింగ్ ను ఎదుర్కుంది. అయితే అన్నిటికన్నా మరీ ముఖ్యంగా చిన్న వయసులోనే బాడీ షేమింగ్ బారిన పడిందీ అందాల తార. దీనికి తోడు ఈ బ్యూటీ నటించిన సినిమాలన్నీ వరుసగా ఫ్లాప్ కావడంతో కొందరు ట్రోలర్లకు ఈ హీరోయిన్ టార్గెట్ అయిపోయింది. తాజాగా ఓ ఇంటర్వ్యూకు హాజరైన ఈ హీరోయిన్ కెరీర్ ప్రారంభంలో తాను ఎదుర్కొన్న అవమానాలు, చేదు అనుభవాలను గుర్తుకు చేసుకుంది. 'నేను 18-19 ఏళ్ల వయసులో ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చాను. ఆ సమయంలో నేను చాలా సన్నగా ఉన్నాను. దీంతో చాలా మంది నా బాడీపై కామెంట్స్ చేశారు. కోడీ కాళ్లు.. అగ్గిపుల్లలా ఉన్నావంటూ నా శరీరంపై విమర్శలు చేసేవారు. నీ శరీరాకృతి సరిగ్గా లేదంటూ అసభ్యకరమైన కామెంట్స్ కూడా చేశారు. కానీ ఇప్పుడు నా శరీరం సహజంగానే మారుతుంటే.. 'ప్లాస్టిక్ సర్జరీ చేయించుకుంది' అంటున్నారు. దీనిని బట్టే ఒక విషయం అర్థమైంది. మనం ఏ విధంగా ఉన్నా ఈ విమర్శలు, ట్రోలింగ్ లు తప్పవు. వాటిని పట్టించుకోకుండా మన పని మనం చేసూకుంటూ పోతేనే విజయం సాధించగలం' అని తనలాంటి వారిలో స్ఫూర్తి నింపిందీ ముద్దుగుమ్మ. ఇలా కెరీర్ ప్రారంభంలోనే బాడీ షేమింగ్ బారిన పడ్డ ఆ ముద్దుగుమ్మ మరెవరో కాదు లైగర్ బ్యూటీ అనన్య పాండే.

## న్యూస్ యాంకర్ స్వేచ్ఛ ఆత్మహత్య

టీవీ యాంకర్, ప్రముఖ జర్నలిస్ట్, రచయిత్రి, వక్త అయిన స్వేచ్ఛ వొటార్కర్ ఆత్మహత్య హత్యపై మీద అనేక మంది అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఆమె ఎంతో ధైర్య వంతురాలు.. ఆమె ఇలాంటి పని ఎందుకు చేస్తుంది? ఆత్మహత్య ఎందుకు చేసుకుంటుంది? అంటూ తోటి జర్నలిస్టులు, ఆమె మిత్రులు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. ఇక ఆమె మృతి పట్ల కేసీఆర్, కేటీఆర్ వంటి వారు కూడా సంతాపాన్ని ప్రకటించారు.కాగా స్వేచ్ఛ ఆత్మహత్యకి కుటుంబకలహాలే కారణం అని తెలుస్తోంది. స్వేచ్ఛ తండ్రి తాజాగా తన కూతురి ఆత్మహత్య ఘటనపై స్పందించారు. తన కూతురు ఇలా చేసుకోవడానికి కారణం పూర్ణ చంద్రరావు అనే వ్యక్తి కారణమని ఆరోపించారు. గత కొన్ని రోజులు వారిద్దరూ కలిసే ఉంటున్నారని తెలిపారు. ఇద్దరూ సహ జీవనం చేస్తున్నారని ఆయన అన్నారు. పెళ్లికి మాత్రం నిరాకరించాడని, ఆ విషయంలోనే తన కూతురు మనస్థాపం చెంది ఉంటుందని ఆయన అన్నారు. స్వేచ్ఛ ఆత్మహత్యకు పూర్ణచందర్ రావే కారణం కూతురు స్వేచ్ఛ వోటార్కర్ ఆత్మహత్యకు పూర్ణచందర్ రావు అనే వ్యక్తి కారణమని ఆమె తండ్రి తెలిపారు. భర్తతో విడిపోయాక పూర్ణచందర్ రావుతో స్వేచ్ఛ ఉంటున్నారన్నారు. స్వేచ్ఛ, పూర్ణచంద్రరావు మధ్య కొన్నాళ్లుగా విబేధాలు ఉన్నాయని, స్వేచ్ఛను పెళ్లి



చేసుకుంటానని పూర్ణచంద్రరావు మాట ఇచ్చి ఆమెతో సహజీవనం చేశాడని పేర్కొన్నారు. పెళ్లి చేసుకోవాలని స్వేచ్ఛ ఒత్తిడి చేయడంతో కాలయాపన చేస్తూ అతడు వచ్చాడని, ఈ విషయంలోనే తన కూతురు మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకుందన్నారు. తన కూతురు ఆత్మహత్యకు కారణమైన పూర్ణచంద్రరావును కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. పూర్ణచంద్రర్ రావు ఓ న్యూస్ చానల్ పని చేసేవాడని తండ్రి తెలిపారు. గతంలో పూర్ణచందర్ రావుతో విభేదాలు రావడంతో విడిపోతామని పలుమార్లు తన కూతురు చెప్పిందని వాపోయాడు. చిక్కడ పల్లిలో జవహర్ నగర్ లో ప్రముఖ తెలుగు న్యూస్ ఛానల్ యాంకర్ స్వేచ్ఛ వోటార్కర్(40) ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే.